andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.6। కనిష్ఠం 18.8

నిర్మల్
జిల్లా వార్తలు

బుధవారం 17 జనవరి 2024

జిల్లాకు రైల్వే లైన్ కోసం కృషి చేస్తాం

నిర్మల్ కల్చరల్, జనవరి 16 : జిల్లాకు రైల్వే లైన్ మంజూరు కోసం కృషి చేస్తామని పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ప్రకటించారు. మంగళవారం విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీల జిల్లా ఫోరమ్ అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రైల్వే లైన్ నిర్మాణానికి నిధుల మంజూరు కోసం ప్రయత్నం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు న్యాయవాది మల్లారెడ్డి, బీజేపీ నాయకుడు రాంనాథ్, సీపీఐ నాయకుడు ఎస్ఎన్‌రెడ్డి, టీఎన్‌జీవోల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

సరికొత్త సాగు


నిర్మల్ మండలం కొండాపూర్ సమీకృత వ్యవసాయ క్షేత్రం ఇదే


నాటు కోళ్లను పెంచుతున్న దృశ్యం

నిర్మల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : మూససాగు పద్ధతులను పక్కనపెట్టి సమీకృత సాగు విధానాన్ని అమలు చేసేందుకు నిర్మల్ జిల్లాలోని సెర్ప్, ఈజీఎస్ అధికారులు ప్రత్యేక కార్యాచరణను చేపట్టారు. ఇందులో భాగంగానే వారంతా ప్రయోగాత్మకంగా ఇంటిగ్రేటెడ్ ఫామ్ పేరిట ఆక్వా, బయో, అగ్రికల్చర్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒకే పంట క్షేత్రంలో ఐదు రకాల ఉత్పత్తులను చేపట్టే విధంగా వారు ఈ కార్యాచరణను మొదలు పెట్టారు. జిల్లాలోని కొండాపూర్ గ్రామంలో దాదాపు 5 ఎకరాల స్థలంలో ఈ ఇంటిగ్రేటెడ్ ఫామ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకేసారి ఐదు రకాల దిగుబడులను సాధించే విధంగా ఫైవ్ లేయర్ సిస్టంను అమలు చేస్తున్నారు. ఈ సిస్టం ప్రకారం ఓవైపు చేపల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం అలాగే కూరగాయల పెంపకంతో పాటు వెల్లుల్లి, బీట్రూట్, క్యారెట్ లాంటి పంటల సాగును విజయవంతంగా చేపట్టారు. ప్రస్తుతం ఈ ఫామ్‌హౌస్‌లో ఐదు రకాల దిగుబడులు సాధించే దిశగా ఉపాధి హామీ కూలీలైన చిన్న, సన్నకారు రైతులు శ్రమిస్తున్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఇంటిగ్రేటెడ్ ఫామ్ హౌస్‌ను ఏర్పాటు చేశారు. మూససాగు పద్ధతుల నుంచి చిన్నసన్నకారు రైతులను ఆధునిక పంటల వైపు మళ్లించేందు కోసం చేపట్టిన ఈ పథకం ప్రస్తుతం విజయవంతంగా కొనసాగుతోంది. కొద్దిరోజుల్లోనే దిగుబడులు సైతం పుష్కలంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఫామ్‌హౌస్‌లో ఓవైపు ఆక్వా రెగ్యులేటరీ సిస్టం పేరిట ఓ ట్యాంకును ఏర్పాటు చేసి ఆ ట్యాంకులో కొర్ర మీను చేప పిల్లలను పెంచుతున్నారు. పీఎం ఈజీపీ స్కీం కింద 35 శాతం సబ్సిడీతో ఈ చేపల యూనిట్‌ను ఏర్పాటు చేశారు. దీంతో పాటు వినూత్నంగా నాటు కోళ్ల పెంపకం అలాగే గొర్రెల పెంపకంను కూడా చేపట్టారు. వీటి కోసం ప్రత్యేకషెడ్లను ఏర్పాటు చేశారు. కాగా ఇక్కడ వినియోగించే ఎరువులన్నీ సేంద్రియ ఎరువులు కావడం విశేషం. చేపలట్యాంకు నుంచి వెలువడే మురుగునీరును ఈ ఫామ్‌హౌస్‌లో సేంద్రియ ఎరువుగా వినియోగిస్తున్నారు. అలాగే ఫైవ్‌లేయర్ సిస్టంలో భాగంగా నీటిని వృధా కానీయకుండా కాలువల ద్వారా ప్రకృతి వ్యవసాయం పేరిట చిన్న చిన్న మడులు ఏర్పాటు చేసి కూరగాయలు, తీగ పంటలను పండిస్తున్నారు. దీంతో పాటు భూమిలో పండే వెల్లుల్లి, బీట్రూట్, క్యారెట్ లాంటి పంటలను సైతం సాగు చేస్తున్నారు. అలాగే గడ్డి విత్తనాలను సైతం ఇక్కడ పెంచుతున్నారు. ఇటీవలే జిల్లా కలెక్టరతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ ఫామ్‌ను సందర్శించి ఇంటిగ్రేటెడ్ ఫామ్ పనితీరును ప్రశంసించారు. ఇదిలా ఉండగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కూడా ఇలాంటి ఫామ్ కొనసాగుతున్న కారణంగా ఉపాధి కూలీలను అక్కడికి పంపి వారు అనుసరిస్తున్న విధానాలపై అవగాహన పెంపొందించాలని భావిస్తున్నారు. ఈ మేరకు ఎంపిక చేసిన రైతులను కామారెడ్డి పంపేందుకు సిద్ధమవుతున్నారు.


పూలసాగు చేస్తున్న దృశ్యం


బీట్‌రూట్ పంటను సాగుచేస్తున్న దృశ్యం


కొండాపూర్ సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ (ఫైల్)

మరిన్ని ఫామ్‌ల ఏర్పాటుకు ప్రయత్నాలు

మొట్టమొదట కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ ఫామ్ సక్సెస్ కావడంతో డీఆర్డీవో పీడీ విజయలక్ష్మి జిల్లాలోని మరిన్ని చోట్ల కూడా ఇలాంటి ఫామ్‌లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా పీఎం ఈజీపీ స్కీంతో పాటు బ్యాంకు లింకేజీ స్కీంలను ఈ ఇంటిగ్రేటెడ్ ఫామ్‌ల ఏర్పాటుకు వినియోగించుకోవాలని భావిస్తున్నారు. ఈజీఎస్ నిధులను సైతం ఈ స్కీం కోసం వినియోగించనున్నారు. ఉపాధి హామీ పనుల టార్గెట్ పూర్తిగానే మిగతా రోజులలో చిన్న, సన్నకారు రైతులు ఈ ఫామ్‌లలో సమీకృత వ్యవసాయ సాగు పనులను చేపట్టే విధంగా ఈ పథకాన్ని డిజైన్ చేశారు. కాగా సక్సెస్ ఫుల్‌గా కొనసాగుతున్న ఈ ఫామ్‌ను పరిశీలించేందుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వస్తున్నారు.

డిమాండ్‌కు అనుగుణంగానే సాగు

కాగా ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో నాటు కోళ్లకు, చేపలకు, గొర్రెలకు భారీగా డిమాండ్ ఉన్న కారణంగా ఈ ఇంటిగ్రేటెడ్ ఫామ్‌లో వీటి పెంపుకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఫామ్‌లు ఇప్పటికే నాటు కోళ్లు, గొర్రెలు, చేపలు క్రమంగా పెరగుతున్నాయి. కొద్ది రోజుల్లోనే వీటి అమ్మకాలు కూడా చేపట్టేందుకు సంబంధిత అధికారులు సిద్ధమవుతున్నారు. వీటితో పాటు మార్కెట్‌లో బీట్రూట్, క్యారెట్, వెల్లుల్లికి కూడా డిమాండ్ ఎక్కువగానే ఉంది. వీటిని సేంద్రియ ఎరువులతో సాగు చేస్తే కొనుగోలు దారులు వీటిని కొనేందుకు మరింత ప్రాధాన్యతనిస్తారన్న భావనతో సాగుచేస్తున్నారు.

ఉపాధి అవకాశాలు విస్తరింపజేయడమే లక్ష్యం



ఉపాధి పనుల గడువు ముగియగానే మిగతా రోజుల్లో కూలీలందరికీ ప్రత్యా మ్నాయ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కోసం గాను ఇంటి గ్రేటెడ్ ఫామ్‌లు ఏర్పాటు చేసి వారందరికీ ఇందులో భాగస్వామ్యం కల్పిస్తున్నారు. ఎంపిక చేసిన కూలీలైన చిన్న, సన్నకారు రైతులకు ఈ ఫామ్‌లలో పంటలసాగు, చేపలు, కోళ్లు, గొర్రెల పెంపకం లాంటి పనులకు ప్రాధాన్యతనిస్తున్నాం. జిల్లాలో మరిన్ని చోట్ల ఇలాంటి ఫామ్‌లు ఏర్పాటు చేయనున్నాం. ప్రస్తుతం కొండాపూర్ లోని ఫామ్ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

విజయలక్ష్మి, జిల్లా పీడీ డీఆర్డీవో

భక్తి శ్రద్ధలతో పంచవటి కల్యాణోత్సవం


పంచవటి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పురోహితులు

నిర్మల్ కల్చరల్, జనవరి 16 : సోన్ మండలం సాకెర గ్రామంలో సోమవారం పంచవటి కల్యాణోత్సవ నోము కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు పెద్దఎత్తున ఈ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అధ్యక్షులు ఆమెడ కిషన్ మాట్లాడుతూ... లోక కల్యాణార్థం రాష్ట్రంలోనే మొదటిసారి పంచవటి నోము కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ ప్రాంగణం అమ్మ నామస్మరణతో మార్మోగగా ఆర్య వైశ్యులు, భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళా సభ్యులు కమలేశ్వరి, అర్చన, భార్గవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

కుభీర్, జనవరి, 16: మండల కేంద్రం కుభీర్‌లోని మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు బర్థ గణేష్, అల్కే నందు, నారా సుధాకర్, రమేష్, అల్కే చిన్నన్న, గ్రామస్తులు ఉన్నారు.

'శ్రీరామ' ప్రతిష్ఠను ప్రతి ఇంట వేడుకగా నిర్వహించుకోవాలి


అక్షింతల పంపిణీని నిర్వహిస్తున్న విశ్వహిందు పరిషత్ ప్రతినిధులు

భైంసా, జనవరి 16: అయోధ్యలో జరుగనున్న శ్రీరామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రతి ఇంటివేడుకగా నిర్వహించుకోవాలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జల్‌వార్ వెంకటేశ్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.మహిపాల్, పెరుగు నవీన్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం భైంసాలో అయోధ్య రామ జన్మభూమి ట్రస్టు నుంచి వచ్చిన రాములోరి అక్షింతలను విశిష్ట వ్యక్తులకు పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ నెల 22న (సోమవారం) అయోధ్యలో శ్రీరామ చంద్రమూర్తి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగనుందని వివరించారు. ప్రాణ ప్రతిష్ఠ జరిగే శుభ గడియల్లో తండ్రి సీతారామయ్యను స్వాగతం పలుకుతూ ప్రతి ఇంటా రామజ్యోతిని వెలిగించాలని పిలుపునిచ్చారు. తమ తమ ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు, ఇళ్లలో రామ జ్యోతులను వెలిగించి భక్తి శ్రద్ధలతో శ్రీరామచంద్రుని నామస్మరణ చేపట్టాలన్నారు.. ఇందులో విశ్వహిందు పరిషత్ ప్రతినిధులు గుండాల రాజు, గంగాధర్, సుధాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

గోడలపై జై శ్రీరాం నినాదాలు



నిర్మల్ కల్చరల్, జనవరి 16 : ఈ నెల 22న అయోధ్యలో రామాలయ ఆరంభం, విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా నిర్మల్ జిల్లా సోఫీనగర్ కాలనీలో మంగళవారం హిందూవాహిని ఆధ్వర్యంలో ఇంటి గోడలపై జై శ్రీరాం నినాదాలు ముద్రిస్తున్నారు. పొన్నం రాహుల్ గౌడ్, నరేష్, కళ్యాణ్, సతీష్, శ్రీకాంత్, చంటి ఉన్నారు.

నిర్మల్ బొమ్మలు ఆన్‌లైన్‌లో విక్రయానికి ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మల్ కల్చరల్, జనవరి 16 : అంతర్జాతీయ ప్రసిద్ధి గాంచిన నిర్మల్ కొయ్య బొమ్మలను ఆన్‌లైన్‌లో విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన డీఎఫ్‌వో, డీఆర్‌డీఏ, ఇండస్ట్రీ కళాకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిర్మల్ కళాకారులు సహజత్వం ఉట్టిపడేలా కొయ్యబొమ్మల తయారీలో సిద్ధహస్తులన్నారు. అందువల్లనే బొమ్మలు అంతర్జాతీయ ఖ్యాతి గడించాయన్నారు. ఆన్‌లైన్ విక్రయాలు చేపడితే కళాకారులకు ఆర్థిక చేయూత లభిస్తుందన్నారు. వారు బొమ్మల తయారీకి అవసరమయ్యే పొనికి వనాలను విరివిగా పెంచేలా చూడాలన్నారు. బొమ్మల ప్యాకింగ్‌పై మహిళా సంఘాలకు ప్రత్యేకశిక్ష ఇచ్చేందుకు చర్యలు గైకొనాలని డీఆర్‌డీవో విజయలక్ష్మి, ఈడీఎం నదీంలకు సూచించారు. డీఎఫ్‌వో రాంకిషన్, పరిశ్రమల శాఖ అధికారి నర్సింహారెడ్డి, మేనేజర్ శంకర్, అధ్యక్షుడు పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పొట్టపెల్లి(కె)లో పర్యటించిన అదనపు పాలనాధికారి



లక్ష్మణచాంద, జనవరి 16 : మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో అదనపు పాలనాధికారి ఫైజాన్ అహ్మద్ బుధవారం పర్యటించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెగ్యులరైజేషన్ విషయంలో గ్రామంలో విచారణ చేపట్టారు. రికార్డులు తనిఖీ చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆయన పనితీరుపై గ్రామస్తుల అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, ఎస్సై సల్లా శ్రీకాంత్, ఈవోపీఆర్డీ నసీరుద్దీన్, స్థానిక సర్పంచ్ ఉల్వాజీ హైమావతి రాజు, తదితరులు ఉన్నారు.

జిల్లాలో యూరియా కొరత లేదు : వ్యవసాయాధికారి


యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తున్న డీఏవో అంజిప్రసాద్

కుంటాల, జనవరి 16 : ప్రస్తుతం మార్కెట్‌లో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దని డీఏవో అంజిప్రసాద్ అన్నారు. వేసవిలో మొక్కజొన్న వేసిన రైతులు యూరియా కొరకు ఎలాంటి ఆందోళన చెందకూడదని మార్కెట్‌లో యూరియా కొరత లేదన్నారు. మంగళవారం కుంటాల సంఘానికి వచ్చిన రెండు లారీల యూరియాను డీఏవో దగ్గరుండి పంపిణీ చేయించారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, ప్రతీరోజు సొసైటీకి సరఫరా అవుతుందని కావాల్సిన రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా యూరియా తీసుకొనవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రెండు లారీల యూరియాను రైతులకు సొసైటి అధికారులచే పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీధర్, గణేష్, సొసైటీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

భైంసా పట్టణ పరిధిలో ఇసుక డంపుల సీజ్


సీజ్ చేసిన ఇసుక డంపుల వద్ద పోలీసులు

భైంసా, జనవరి 16 : పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిల్వ చేసి విక్రయిస్తున్న ఇసుక డంపులను అధికారులు సీజ్ చేశారు. భైంసా ఆర్‌డీవో కోమల్ రెడ్డి , ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు మంగళవారం తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, టౌన్ పోలీసు సీఐ ఎల్.శ్రీను నేతృత్వంలోని అధికారుల బృందాలు ఆయా ప్రాంతాల్లోని ఇసుక డంపులను సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా , అనుమతి లేకుండా ఇసుక విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు తనిఖీలు చేసి డంపులను సీజ్ చేసినట్లుగా తెలిసింది. పట్టణ పరిధిలోని జాతీయ రహదారి మార్గం, ఆటోనగర్, సుద్దవాగు బైపాస్ రోడుడ మార్గం తదితర ప్రాంతాల్లో నిల్వ చేసి ఉంచిన వాటిని సీజ్ చేసినట్లుగా టౌన్ సీఐ ఎల్.శ్రీను తెలిపారు. సంబంధిత నిల్వలను రెవెన్యూ శాఖాధికారులకు అప్పచెప్పినట్లుగా వివరించారు. సీజ్ చేసిన ఇసుక డంపుల వివరాలను నివేదిక రూపంలో ఆర్‌డీవో కోమల్ రెడ్డికి అందచేసి తదుపరి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని భైంసా తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ పెర్కొన్నారు.

అనుమతి లేనిదే
ఇసుక తరలించవద్దు


పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లతో పోలీసులు

లోకేశ్వరం, జనవరి 16 : అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై సాయికుమార్ అన్నారు. మంగళవారం అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇసుక తరలింపు అనుమతులను ప్రభుత్వం సులభతరం చేసినందున ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత రుసుమును చెల్లించి తహసీల్దార్ నుంచి అనుమతి తీసుకొని ఇసుకను తరలించుకోవాలని సూచించారు. అక్రమంగా ఇసుకను తరలించి ట్రాక్టర్ల యజమానులు జరిమానాలు చెల్లించి నష్టపోకూడదని హితవు పలికారు.

సంక్షిప్త సమాచారం

టిప్పర్ ఢీకొని బాలుడి మృతి


సిద్ధార్థ (ఫైల్)

నిర్మల్ టౌన్, జనవరి 16 : జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్‌లో సిద్ధార్థ (11) అనే బాలుడు టిప్పర్ ఢీకొని మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మృతుడు సిద్ధార్థ సైకిల్‌పై వస్తుండగా వెనక నుంచి టిప్పర్ వేగంగా వచ్చి బాలుడిని ఢీకొట్టింది. దీంతో ఆ బాలుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు ఆ బాలుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తానూర్, జనవరి, 16 : మండలంలోని భోసి గ్రామానికి చెందిన టక్కన్ కైలాస్ (40) రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు కైలాస్ బెల్ తరోడా గ్రామంలో టిఫిన్ సెంటర్ నడుపుకునేవారు. సోమవారం ఉదయం 11 గంటలకు బెల్‌తరోడా నుంచి ద్విచక్రవాహనంపై తానూర్ వైపు వెళ్లే సమయంలో తానూర్ నుంచి బెల్‌తరోడా వైపు వెళుతున్న ద్విచక్రవాహనం ఢీకొనడంతో టక్కన్ కైలాస్ తలకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని భైంసా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. ఇదే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బెంబర్ గ్రామానికి చెందిన మానిస్ (27) నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు కైలాస్‌కు ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు.


రేషన్‌బియ్యం పట్టివేత



అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం వాహనం ఇదే


భైంసా రూరల్, జనవరి 16 : మండలంలోని దేగాం గ్రామ సమీపంలో మంగళవారం తనిఖీల్లో భాగంగా అక్రమం తరలిస్తున్న 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎస్సై శ్రీకాంత్ పట్టుకున్నారు. ఎస్సై కథనం ప్రకారం... నిజామాబాద్ నుంచి భైంసాకు తరలిస్తున్న ఎటువంటి పత్రాలు లేని రేషన్‌బియ్యాన్ని పట్టుకొని సివిల్ సప్లై డిటీ ప్రవీణ్‌కుమార్‌కు అప్పగించారు. డిప్యూటీ తహసీల్దార్ దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

22న మాంస విక్రయాలు నిషేధించేలా చర్యలు తీసుకోవాలి

నిర్మల్ కల్చరల్, జనవరి 16 : ఈ నెల 22న అయోధ్యలో రామమందిర ప్రారంభం సందర్భంగా నిర్మల్ పట్టణంలో మాంస విక్రయాలు జరుపకుండా చర్యలు తీసుకోవాలని బీకేఎస్ జంతు విభాగం చైర్మన్ ఈశ్వర్‌ను కోరింది. అధ్యక్షుడు అయ్యన్నగారి శ్రీకాంత్, గో సేవ సభ్యుడు డాక్టర్ ప్రవీణ్, తుపాకుల శ్రీనివాస్, తదితరులు వినతి పత్రం అందజేశారు.









జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఎస్పీ నాయకులు

నిర్మల్‌లో మాయావతి జన్మదిన వేడుకలు

నిర్మల్ కల్చరల్, జనవరి 16 : నిర్మల్ జిల్లా బీఎస్పీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి జన్మదిన వేడుకలు సోమవారం శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవార్‌పేట్ అంబేద్కర్ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు మార రాజన్న మాట్లాడుతూ... జనవరి 15న దేశ వ్యాప్తంగా మాయావతి జన్మదినాన్ని జన కళ్యాణ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి నేర రాజన్న, నాయకులు సయ్యద్ హైదర్, రాజేష్, నిగులపు లింగన్న, పి. బాపు, లక్ష్మణ్, గంగామణి, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

గొలుసు కట్టు కాలువలు అన్యాక్రాంతం

● కాలువలు పూడ్చివేసి ప్లాట్లు వేస్తున్నారని ఫిర్యాదు

నర్సాపూర్(జి), జనవరి మండల కేంద్రంలోని దేవుని చెరువు ఆయకట్టు రైతులు గొలుసు కట్టు కాలువలను పూడ్చివేసి అక్రమంగా వెంచర్లు వేసి ప్లాట్లు చేస్తున్నారని మండల కేంద్రానికి చెందిన ఆయకట్టు రెతులు మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ సోమ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖా, పోలీస్ శాఖా అధికారులకు సమాచారం అందించామని జిల్లా అధికారులు, రెవిన్యూ శాఖా అధికారుతో కలిసి జాయింట్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాట్లుగా మార్చిన వారిపై విచారణ చేపడుతమన్నారు. ఈ కార్యక్రమంలో అప్పాల రాజగంగూబాయి, గుండోళ్ళ దత్తురాం, నిమ్మరాములు, బర్కుంట నరెందర్, శివ, నవీన్, విక్రమ్ గంగాధర్, నర్సయ్య రైతులు పాల్గొన్నారు.

సాయన్న మాజీ సర్పంచ్ నర్సాపూర్(జి) ....

మండల కేంద్రంలోని చెరువు కాలువలను తన సొంత నిధులతో పూడిక తీత పనులు చేయిస్తుంటే కొందరు ఒర్వలేక పనులను అడ్డుకుంటున్నారని, రెండు చెరువులు నిండాలంటే కాలువ పనులకు అడ్డుపడితే చెరువులో నీరులేక చేపలు చనిపోతాయన్నారు. కాలువను ఆక్రమించిన భూమేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ధరఖాస్తులో పేర్కొన్నారు


ముధోల్‌లో భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర

ముథోల్, జనవరి 16 : మండల కేంద్రమైన ముథోల్‌లోని పాత గ్రామ పంచాయతీ ముందు భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముథోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజల్లో కేంద్ర పథకాలపై అవగాహన లేకపోవడం వల్ల లబ్ధి చేరడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిన కారణంగా పై కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటి ఉపయోగాలు పథకాలకు ఎవరు అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి కొన్ని సలహాలు, సూచనలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు పథకాల గురించి అవగాహన కల్పించడానికి పై కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ఎస్.వి. గిరి, ఉప సర్పంచ్ సంజీవ్, ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్లు గంగామణి, సుజాత, యమున, పుష్ప, ఎంఎల్‌హెచ్‌పీ నవ్య, ఆరోగ్య మిత్ర గోపి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి

సాయిబాబా ఆలయంలో నిత్యాన్నదానం

నిర్మల్ అర్బన్, జనవరి 16 : ఈ నెల 18వ తేదీ గురువారం నుంచి గంగి రామన్న సాయిబాబా ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు లక్కడి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. నిత్యాన్నదానం నిర్వహణ, ఆర్థిక వనరుల సమీకరణ, భక్తులకు కల్పించే సదుపాయాలపై మంగళవారం గండి రామన్న క్షేత్రంలో ఆలయ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





పార్టీ కండువా కప్పుతున్న జోగురామన్న

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు: మాజీ మంత్రి

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 16: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదని, 6 గ్యారెంటీలతోపాటు 420 హామీలిచ్చి ప్రజలను తప్పుతోవ పట్టిస్తుందని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదవులు చేపట్టిన నేతలు పార్టీతోపాటు పదవులకు కూడా రాజీనామాలు చేయాలని, కార్యకర్తలను ప్రలోభాలకు గురిచేసి బలవంతంగా పార్టీల్లో చేర్పించుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క నిర్మల్ పర్యటన సమయంలో తమ గ్రామాల సమస్యలను విన్నవించడానికి వెళ్లిన తమకు కండువాలు వేసి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని పలువురు సర్పంచ్‌లు, నాయకులు ఆరోపించారని అన్నారు. వారిని మాజీ మంత్రి జోగురామన్న గులాబీ కండువాలువేసి తిరిగి పార్టీలోకి ఆహ్వానం పలికారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై మంత్రి వద్దకు వెళ్తే కాంగ్రెస్ కండువాలు వేశారని తిప్ప సర్పంచ్ మడావి కిషన్, హత్తిగుట్ట సర్పంచ్ చందు, బేల మండల నాయకులు కుమ్రరాజు ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీలు మార్శెట్టి గోవర్దన్, గంద్రత్ రమేష్, మెట్టు ప్రహ్లాద్, విజ్జగిరి నారాయణ, సోనేరావు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చెత్త లేకుండా చర్యలు చేపట్టాలి

తాంసి, జనవరి16: ఆయా గ్రామంలోని కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఎంపీడీవో భూమయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వల్ల దోమల తీవ్రత ఎక్కువ ఉండే అవకాశాలు ఉన్నాయని గ్రామాల్లో చెత్తచెదారం లేకుండా చూడాలన్నారు. చలితీవ్రత కారణంగా ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా తాగు నీటి పథకాలలో తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామాల్లోని ప్రజలకు వర్షాభావ పరిస్థితుల గురించి పూర్తి స్థాయి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల చుట్టూ చెత్తచెదారం లేకుండా చూడాల్సిన బాధ్యత గామ కార్యదర్శులదేనన్నారు. ఇంటి చుట్టు పెంట కుప్పలు గాని ముళ్లపొదలు గాని లేకుండా చూడాలని ఆదేశించారు. 24 గంటల పాటు గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

తప్పుడు ప్రచారం నమ్మొద్దు.. ప్రజల వెంటే ఉంటా

● అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

ఆదిలాబాద్ అర్బన్, జనవరి16: తాను ఓడిపోతే అమెరికా పోతానని ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేశారని, ఓడినా ప్రజల వెంటే ఇక్కడే ఉంటానని ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ యువనాయకుడు, సంజయ్‌నగర్ నివాసి ఖిజర్‌పాషా ఆధ్వర్యంలో చేరికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ ఎన్నికలతోనే బీఆర్ఎస్ పార్టీ పనైపోయిందని, రానున్న ఎన్నికలలో అది పోటీ ఇచ్చేస్థాయిలో లేదన్నారు. ఎన్నికలు ఏవైనా పోటీ కాంగ్రెస్, బీజేపీల మధ్యేనని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజా రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి,జైనథ్‌జడ్పీటీసీ తుమ్మల వెంకట్‌రెడ్డి, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ముడుపు దామోదర్‌రెడ్డి, మైనార్టీ నాయ కులు ఎంఎ షకీల్, సాత్నాల ప్రాజెక్టు మాజీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, మహిళా నాయకురాలు ఉయిక ఇందిరా తదితరులున్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యతు : జడ్పీటీసీ

తలమడుగు, జనవరి16: చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యతు లభిస్తుందని తలమడుగు జడ్పీటీసీ గోకగణేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో చదువుకున్న విద్యార్థుల విజ్ఞప్తి మేరకు గ్రంథాలయ భవనం సమకూర్చి స్టడీ మెటీరియల్ కోసం రూ.40వేలు సంత డబ్బులు సమకూర్చి, మౌలిక సదుపాయాల కోసం జడ్పీటీసీ నిధుల నుంచి రూ.లక్ష మంజూరుచేశారు. అలాగే గ్రామానికి చెందిన లోకప్రవీణ్‌రెడ్డి రూ.5వేలు, ఇందూర్ దివాకర్ 10 స్టడీ కూర్చీలు, పుంద్రులింగారెడ్డి మాసపు మాగజైన్స్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పుంద్రు పోతారెడ్డి, అంబేద్కర్ సంఘం యూత్ అధ్యక్షుడు బిట్ల చైతన్య, సొసైటీ సీఈవో మోతిశ్రీనివాస్, నిట్టేడి గంగాధర్, గోనెల గంగన్న, వెంకటేశ్‌యాదవ్, గాజుల సాంబశివ్, మల్లేష్‌యాదవ్, ధనుంజయ్, చెన్నాల సాయి, సతీస్‌రెడ్డి, భూమన్న, బొజ్జగంగన్న, కె.గంగన్న పాల్గొన్నారు.

'నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తా'

బోథ్, జనవరి 16:బోథ్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని అందులో భాగంగానే సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తానని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైనందున కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. అయితే గతంలో ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిష్కరించే దిశగా సీఎం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపుకు కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కొలం ఆదివాసీల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వ కృషి హర్షనీయం'

ఇంద్రవెల్లి, జనవరి16: అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న కొలం ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని కొలం ఆదివాసీ గిరిజన పెద్దలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మర్కగూడ సర్పంచ్ కోడప భీంరావు, కొలం ఆదివాసీ పెద్దలు, కోడప లక్ష్మణ్, కుమ్ర నాగోరావు, కుమ్ర భీంరావ్, టెకం తులసిరాం, లేత తుకరాం, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం

జైనథ్, జనవరి 16: జైనథ్‌లో గల లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భజా బాజాంత్రిల మధ్య గోదాదేవి ఉత్సవ విగ్రహాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి ప్రత్యేకతను ఆలయ అర్చకులు దీరజ్‌కుమార్ వివరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో పాటు మండలంలోని కూర గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర ఆలయంలో గోదాదేవి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా ప్రజలు పాడి పంటలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కూర జైనథ్ గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఐఎస్‌ఎల్

● కొమురంభీం ప్రాంగణంలో పూర్తయిన క్రీడా మైదానాలు.. సుందరీకరణ పనులు




ముస్తాబైన క్రీడా మైదానం

ఉట్నూర్, జనవరి 16: ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో బుధవారం నుంచి నిర్వహించనున్న ఎంటర్ సొసైటీ లీగ్ (ఐఎస్ఎల్) పోటీలకు ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణం సిద్ధమైంది. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు జరుగనున్న క్రీడాపోటీల కోసం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పేయ్ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులు రాథోడ్‌భీమ్‌రావు, శివప్రసాద్, రాథోడ్ ఇందల్‌లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా క్రీడల అధికారి కొర్రెడ్డి పార్థసారథి నేతృత్వంలో పనులు పూర్తి చేశారు. సుమారు 5000 మంది క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు అధికారులు హాజరుకానున్న ఐఎస్ఎల్ పోటీలకు కావాల్సిన ఏర్పాట్లను క్రీడామైదానాలను అధికారులు సిద్ధం చేశారు. రూ.20 నుంచి రూ.40లక్షల వరకు ఖర్చు చేసి పనులు పూర్తి చేశారు. ఐఎస్ఎల్ పోటీలలో హాకీ, ఫుట్‌బాల్, జావెలిన్ త్రో క్రీడా మైదానాలతో పాటు వాలీబాల్ కబడ్డీ అథ్లెటిక్స్ పోటీలకు అనుగుణంగా కావాల్సిన క్రీడా మైదానాలు సిద్ధం చేశారు.అదే విధంగా ఐఎస్ఎల్ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులతో పాటు ఉమ్మడి జిల్లాలోని ఉన్నత అధికారులు హాజరయ్యే అవకాశాలు ఉండడంతో రూ.1.80 లక్షలతో కొమురంభీం ప్రాంగణంలో సుందరీకరణ పనులు చేపట్టారు. ఐటీడీఏ పండ్ల తోటల ఉద్యానవన అధికారి సందీప్‌కుమార్ ఆధ్వర్యంలోఐ ఐటీడీఏ పీవో ఆదేశాలకు అనుగుణంగా కొమురంభీం ప్రాంగణంలోని ఎంట్రన్స్ గేటు నుంచి పీఎంఆర్సీ విశ్రాంతి గృహం వరకు, పీఎంఆర్సీ సమావేశం హాల్ వరకు రెండు వైపుల పూలమొక్కలు, కోట్రన్స్‌నాటించారు. ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల ఆరాధ్యదైవం జల్‌జంగల్ జమీన్ పోరాట వీరుడు కొమురంభీం విగ్రహం వద్ద కూడా పూలమొక్కలు కోట్రన్స్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొమురంభీం ప్రాంగణం అర్చరీ గేటును అలంకరించారు. భీమ్ ప్రాంగణంలో లోపలికి వస్తుండగా ఉన్న బాహ్యగోడలుకు రంగులు వేసి క్రీడలకు సంబంధించిన బొమ్మలు వేశారు.

● **పోటీలకు 5వేల మంది క్రీడాకారుల రాక**

రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ, తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ, ఆదర్శ క్రీడా పాఠశాలలు, మైనార్టీ సంక్షేమ శాఖ, ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, మహాత్మాజ్యోతిబాపూలే ఇలాంటి సొసైటీలకు చెందిన ప్రతిభఉన్న క్రీడాకారులు 5వేల మంది ఐఎస్ఎల్ పోటీలకు హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన ఆహారం మంచినీరు వైద్యం లాంటి సౌకర్యాలు అందించడంతోపాటు ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని క్రీడాకారులకు మెరుగైన భోజన వసతులు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అధికారులను ఇప్పటికి ఆదేశించారు. ఐఎస్ఎల్ సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన సొసైటీ పాఠశాల క్రీడాకారులు ఉట్నూర్ చేరుకుంటున్నారు. రాష్ట్ర మంత్రులుసీతక్క, పొన్నంప్రభాకర్, ఈఎన్ఆర్ఎస్ కార్యదర్శి నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎంపీ, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్ హాజరుకానున్నారు.



క్రీడాకారులను స్వాగతిస్తున్న క్రీడాప్రాంగణ ముఖద్వారం



కేబీ కాంప్లెక్స్ గోడల పై వేసిన క్రీడల బొమ్మలు



రంగారెడ్డి జిల్లా నుంచి ఉట్నూర్‌కు చేరుకున్న క్రీడాకారులు

చోరీ కేసుతో మాకు సంబంధం లేదు

● పంచాయతీ కార్మికుల ఆందోళన



పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

బోథ్, జనవరి 16: బోథ్ మండలంలోని సోనాల గ్రామ పంచాయతీలో నిలువ ఉంచిన మిషన్ భగీరథ పైప్‌లతో పాటు వాల్స్ చోరీకి గురి కాగా ఆ దొంగతంలో తమకు ఎలాంటి సంబంధం లేదని గ్రామ పంచాయతీ సిబ్బంది ఆందోళనకు దిగారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చోరీ విషయమై గ్రామ పంచాయతీ సిబ్బందిపై అనుమానం ఉందంటూ ఫిర్యాదు చేయడంతో వివాదం ఏర్పడింది. దీంతో స్థానిక పోలీసులు సోనాల గ్రామ పంచాయతీ సిబ్బందిని పిలిపించి విచారించారు. అయితే తమను పోలీసులు పదేపదే పిలుస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని పోలీస్‌స్టేషన్ ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులతో పాటు దళిత సంఘాల నాయకులతో స్థానిక సీఐ భీమేష్ చర్చించారు. కేసు విచారణలో భాగంగా పిలిపించడం సహజమేనని అయితే కేసు విచారణ కోసం సహకరించాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఇబ్బంది జరిగితే బాధపడవద్దని, ఇక ముందు బాధపడే విధంగా వ్యవహరించమని సీఐ పేర్కొన్నారు. దీంతో గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నాను విరమించారు.

నిర్మల్ జిల్లాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఖానాపూర్‌లో గాలిపటాలు ఎగుర వేస్తున్న యువకులు



కల్లూర్‌లో చిన్నారులకు బుడుబుంగలు పోస్తున్న మహిళలు

నిర్మల్ జిల్లాలో సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముందు రంగవల్లులలో అలంకరించారు. యువకులు గాలిపటాలు ఎగురవేసి ఆనందించారు. మహిళలు నోములు, వ్రతాలను ఆచరించారు. చిన్నారులకు బుడుబుంగలు పోసి ఆశీర్వదించారు. పలుచోట్ల క్రీడలను నిర్వహించారు.

నర్సాపూర్(జి), జనవరి 16 : నర్సాపూర్ జి మండలంలో ఊరూవాడ సంక్రాంతి శోభ వెల్లివిరిసింది. పిల్లలు, పెద్దలు అందరూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పతంగుల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలతో చాలా చోట్ల సందడి వాతావరణం నెలకొంది. నూతన వస్త్రాలు ధరించి పిల్లలు, యువకులు, పెద్దలు సందడి చేశారు. పిండి వంటకాలతో మరక సంక్రాంతిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, యువకులు, పెద్దలు గాలి పటాలు ఎగుర వేసి సందడిగా గడిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు ఆకట్టుకున్నాయి.

ఖానాపూర్ : మండలంలో సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వేకువ జామున లేచి వాకిళ్లలో కల్లాపి చల్లుకుని రంగురంగుల ముగ్గులను వేశారు. చిన్నారులు, యువకులు గాలిపటాలను ఎగురవేస్తూ సరదాగా గడిపారు. మహిళలు ఇళ్లలో పిండి వంటలు తయారు చేయడంలో తలమునకలయ్యారు. సోమవారం సంక్రాంతి పండుగ రావడంతో పలువురు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి వేళ పల్లెల్లో గంగిరెద్దుల సందడి కనిపించింది.

ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆష్ట, విట్టోలి, తరోడా, ఎడ్‌బిడ్, చించాల, ముద్గల్ తదితర గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో చిన్న పెద్దలు కలిసి గాలిపటాలు ఎగరవేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు రంగురంగుల రంగవల్లులు వేశారు. అలాగే ఉపవాస దీక్ష బూని నోముల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

డొడర్నలో కుస్తీ పోటీలు

కుభీర్ : మండలంలోని డొడర్న గ్రామంలో మంగళవారం కుస్తీ పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కుస్తీ పోటీలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. కుస్తీ పోటీలకు మహారాష్ట్ర నుంచి సైతం మల్లయోధులు తరలివచ్చి ఈ పోటీల్లో తలబడ్డారు. ఈ కుస్తీ పోటీల్లో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు.

మండల కేంద్రం కుభీర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సంక్రాంతి పండగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. యువతులు ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజించారు. ప్రతి ఇంట్లో పిండి వంటలు తయారు చేశారు. సాయంత్రం మహిళలు ఒకరికొకరు నోములు నోచుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


కుంటాల : మండలంలో సోమవారం సంక్రాంతి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పండగ సందర్భంగా మహిళలు నోములు నోచుకొని ఒకరికొకరు పంచుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నారులకు పలు రకాల పండ్లు, పూలతో బుడబుంగలు పోసి పండగను జరుపుకున్నారు. గ్రామాలన్నీ పిండి వంటలతో గుమగుమలాడాయి.

సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలో కుంటాలలో గల ప్రాచీన శ్రీకృష్ణ దేవాలయంలో ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి శ్రీకాంత్, శంకర్, స్థానికులు కృష్ణారావు, శివ, శ్యామ్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద : మండలంలోని చామన్‌పెల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆటల పోటీలు బుధవారం ముగిశాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని న్యాయవాది ఎన్‌టీ రాజేశ్వర్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారం తదితర పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రీడల్లో గెలుపొందిన బృందాలకు, వ్యక్తులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీ నిహంత్ కూడా ఉన్నారు.



కుస్తీ పోటీలో తలబడుతున్న మల్లయోధులు



కుంటాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కమిటీ

ముథోల్ నియోజక వర్గవాసులకే ఎంపీ అభ్యర్థిత్వ టికెట్ కేటాయించాలి

భైంసా, జనవరి 16: అన్ని రాజకీయ పార్టీలు తమ తమ ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ముథోల్ నియోజక వర్గవాసులకే టికెట్ కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు డా.ముష్కం రామకృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం భైంసా పట్టణంలోని డాక్టర్స్ అసోసియేషన్ భవన్‌లో జరిగిన తెలంగాణ ఉద్యమ ఫోరమ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇది వరకు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ స్థాన పరిధిలో చెన్నూర్, ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, బోథ్ ఖానాపూర్ తదితర ప్రాంతాల వాసులే గెలుపొందారని తెలిపారు. ఇప్పటి వరకు ముథోల్ నియోజకవర్గ వాసులకు అవకాశం దక్కలేదన్నారు. ఈ దపా జరుగనున్న ఎన్నికలు ఎస్టీ రిజర్వేషన్‌కు చివరి ఎన్నికలు కానున్న దృష్ట్యా రాజకీయ పార్టీలు ముథోల్ నియోజకవర్గ పరిధిలోని తమ పార్టీ లోని ఎస్టీవర్గం వారికే అభ్యర్థిత్వం ఖరారు చేయాలన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల పోరాటాల చరిత్రను ఒక పుస్తక రూపంలో రచించేందుకు నిర్ణయం తీసుకున్నట్లుగా వెల్లడితంచారు. సంబంధిత బాధ్యతను ప్రముఖ రచయిత జాదవ్ పుండలీక్‌రావ్‌కు అప్పచెప్పినట్లుగా వివరించారు. సమావేశ అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ప్రతినిధుల బృందం ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్‌తో బేటి అయ్యారు. నియోజక వర్గ సమస్యలు, అభివృద్ధి పనులు తదితర వాటిపై చర్చించారు. ఇందులో ఫోరమ్ ప్రతినిధులు చాకేటి లస్మన్న, వై.నాగ్‌నాథ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

గడపగడపకు రాములోరి అక్షింతలు



శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, గ్రామస్థులు

సిరికొండ, జనవరి16: మండలంలోని ధర్మసాగర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులు సిరికొండకు చేరుకుని స్థానిక శివాలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలను తీసుకుని ధర్మసాగర్ వరకు మేళతాళాలతో భజా బాజాభజంత్రీలతో శోభాయాత్రలో మహిళలు, యువతి యువకులు, గ్రామపెద్దలు శ్రీరామనామాన్ని స్మరిస్తూ కాషాయజెండాలను భుజాన ధరించి ఆహ్లాదకరమైన పండుగ వాతావరణంలో బాలరాముడి అక్షింతల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాబ్లె సాగర బాయిరమేష్, శ్రీసంత్ రామ్‌సింగ్ మహారాజ్, నాయక్‌సర్జన్ నాయక్, దసరానాయక్, ఉప సర్పంచ్ శ్యామ్‌రావు, గ్రామ పటేల్ మారుతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

● ఆనంద్‌పూర్‌లో..

జైనథ్: అయోధ్య రాముని అక్షింతలు మంగళవారం జైనథ్ మండలంలోని ఆనంద్‌పూర్ గ్రామానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా అక్షింతలను తలపై పెట్టుకొని డప్పులు భజాల మధ్య గ్రామప్రజలు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీకోదండరామ ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రతీ ఇంటికి అయోధ్య రాముని అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బింగిఅశోక్, మధుకర్‌రెడ్డి, డికేందర్‌రెడ్డి, అనిల్ రెడ్డి, భూమన్న, రాజరెడ్డి, ప్రోల్కంప్రభాకర్, బుచ్చన్నలతో పాటు ఆనంద్‌పూర్ గ్రామ మహిళలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

'2కె రన్‌ను విజయవంతం చేయండి'



లక్ష్మణచాంద, జనవరి 16 : మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే 2కె రన్‌ను విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీలత కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్ల ఆదేశానుసారం సిస్టమేటిక్ ఓవర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) క్యాలెండర్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, నూతన ఓటర్లు, యువ ఓటర్లు, ఆయా గ్రామాల బీఎల్‌వోలు పెద్ద ఎత్తున హాజరై 2కె రన్‌ను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వి. గంగాధర్, తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



పొట్టపెల్లిలో మాట్లాడుతున్న ఎస్సై సల్లా శ్రీకాంత్


లక్ష్మణచాంద, జనవరి 16 : మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో ఎస్సై సల్లా శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటీపీలు చెప్పకూడదన్నారు. ఈకేవైసీల పేరిట బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నారాయణరెడ్డి, పోలీసు సిబ్బంది గణేష్, సురేష్, సర్పంచ్ ఉల్వాజీ హైమావతి రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై

సారంగాపూర్, జనవరి 16 : క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందని ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జాం గ్రామ సమీపంలో గల క్రీడామైదానంలో క్రికెట్ ఆటల పోటీలను ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని పేర్కొన్నారు. ఈ ఆటల పోటీలు వారం రోజులపాటు జరుగుతాయన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరిపే విలాస్, నాయకులు తిరుమల చారి, దేవన్నలతో పాటు క్రీడాకారులు ఉన్నారు.



బుగ్గారంలో సంపూర్ణ మద్యపాన నిషేధం

నేరడిగొండ, జనవరి 16: మండలంలోని చన్న బుగ్గారం గ్రామంలో సంపూర్ణ మద్యపానాన్ని నిషేధిస్తున్నట్లు ఆ గ్రామ గణేష్ యూత్ సభ్యులు తెలిపారు. సోమవారం గ్రామపెద్దలు, యువకులు అందరు కలిసి తీర్మానం చేశారు. గ్రామంలో యువకులు మద్యానికి బానిసై కుటుంబాలు రోడ్డున పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా గ్రామస్థుల తీర్మానాన్ని ఉల్లంఘిస్తే రూ.3వేల జరిమానా విధిస్తామని సర్పంచ్ పవార్ విలాస్ రావ్ తెలిపారు. ఇందులో గ్రామస్థులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.





వేసవికి ముందే.. మొదలైన నీటి కష్టాలు

- గిరిజన గ్రామాల్లో తాగునీటికి తండ్లాట
- నెల రోజులుగా సరఫరా కాని భగీరథ నీరు
- గుక్కెడు నీటి కోసం వ్యవసాయ బావుల వద్దకు జనం పరుగులు
- కలుషిత నీటితో అనారోగ్యం బారిన పడుతున్న గిరిజనులు
- ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోని అధికారులు

తలమడుగు, జనవరి 16: దేశానికి స్వాతంత్రం వచ్చి 75వ స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నా.. గిరిజనులు నీటి కోసం ఎముకలు కొరికే చలిలో.. కోడికూయక ముందే పిల్లాపాపలతో వ్యవసాయ బావివద్దకు బిందెలతో బారులుతీరుతున్న తీరు దయనీయంగా ఉంది. వేసవికి ముందే గిరిజన గ్రామాల్లో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. నీటి సమస్యపై పాలకులకు, అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నెల రోజులుగా నీటి కష్టాలు

ఆదిలాబాద్ నియోజకవర్గంలోని తలమడుగు మండలం కొండపైన ఉండే పల్సి (బి) గ్రామంలో దాదాపు 400 వరకు ఆదివాసీ గిరిజన కుటుంబాలున్నాయి. జిల్లా కేంద్రానికి దాదాపు 30కి.మీల దూరంలోనే ఈ గ్రామం ఉంది. అయినా వేసవి ముందే తాగునీటి ఇబ్బందులు మొదలయ్యాయి. మండలంలోని పల్సి(బీ), పల్సి బీ తండా గ్రామంలో గిరిజనుల నివసిస్తున్నారు. నెల నుంచి నీటి కోసం గిరిజనులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్‌భగీరథ నీరు గ్రామానికి రావడంలేదని ఈ విషయమై సంబంధితశాఖ అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా వ్యవసాయ బావిలో దొరికే కలుషిత నీటికోసం ఎముకలు కొరికే చలిలో పిల్లాపాపలతో కలిసి కోడి కూయక ముందే వ్యవసాయ బావి వద్ద బారులు తీరుతున్నారు. బావి నుంచి కిలోమీటరు మేర తలపై బిందెలతో మోసుకొస్తున్న పరిస్థితులు ఏర్ప డ్డాయి. కొంతమంది ఎడ్లబండ్ల ద్వారా, మరికొంతమంది బైకుపై, ఇంకొ ందరు కాలినడకన నీటిని తెచ్చుకోవాల్సిన నెలకొన్నాయి.

ప్రమాదమని తెలిసినా తప్పక..

చలి, చిమ్మచీకటిలో విష జంతువుల భయంతో రాళ్ల, రప్పల మధ్య నెత్తిపై బిందెలు మోసుకొస్తున్నామని గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీరు తాగడంతో అనారోగ్యాల భారీన పడుతున్నామని, తమ గోడును ఎవరూ అర్థం చేసుకోవడం లేదని లేదంటు న్నారు. అనారో గ్యం భారీన పడితేసకాలంలో వైద్యసిబ్బంది కూడా రావడం లేదని, దీనివల్ల ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో కలుషిత తాగునీటిని తాగడంతో కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని చెప్తున్నారు. మండలంలోని జరిచర్లపల్లి, ఉమ్మడి కోసాయి చర్లపల్లిపల్సి (కె) గ్రామాల్లోనూ నీటి సమస్య అధికంగా ఉంది.

కదలని అధికారులు

ఆదిలాబాద్‌కు సరఫరా అయ్యే నిర్మల్ జిల్లా పోచంపాడు నుంచి మిషన్ భగీరథ నీరు జిల్లాకు సక్రమంగా రావడం లేదని, దీంతో గిరిజన గ్రామాల్లో నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బోథ్ నియోజకవర్గంలో తాంసి తలమడుగు భీంపూర్ మండలాల్లో దాదాపు 110 గ్రామాలకు దాదాపు నెల నుంచి మిషన్‌భగీరథ నీరు అందడం లేదని, ఇటీవల తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి హైద రాబాద్‌లోని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎండీకి ఇటీవల ఫిర్యాదుచేశారు. అయినా అధికారులు స్పందించకపోవంతో గిరిజనులకు తాగునీటి తిప్పలు తప్పడంలేదు. ప్రభుత్వాలు మారుతున్నా తమ కష్టాలు పరిష్కారం కావడం లేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామంలో మూగజీవాలకు సైతం నీరు కరువైంది. గ్రామంలో ఏదైనా శుభకార్యం చేయాలంటే ఆలోచిస్తే భయపడి వాయిదాలు వేసు కుంటున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదుచేసినా అధికారుల్లో చలనం లేదు



● మడావి అవినాత్, గ్రామస్థుడు

గిరిజన గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. తాగునీటి కోసం ఉదయం 3 గంటలకే లేచి చిమ్మచీకటిలో వ్యవసాయ బావి నుంచి నీరు తెచ్చుకుంటున్నాం. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలి.

ఉన్నతాధికారులు స్పందించాలి

● గోక గణేష్ రెడ్డి, జడ్పీటీసీ

మిషన్ భగీరథ నీరు జిల్లాకు నెల నుంచి రావడం లేదు. సమస్యను కలెక్టర్‌కు అఖిలపక్షం అధికారంలో విన్నవించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాం. కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యం, అధికారుల నిర్లక్ష్యంతోనే మిషన్ భగీరథ నీరు గ్రామాలకు అందడం లేదు. ప్రజలు వ్యవసాయ బావి నుంచి నీరు మోసుకొచ్చి తాగుతున్నారు. ఆ నీరు తాగి అనారోగ్యం బారీన పడుతున్నారు. అధికారులు స్పందించాలి.

త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం..

● ప్రవీణ్ మిషన్, డీఈ, మిషన్ భగీరథ

సాంకేతిక లోపంతో నిర్మల్ జిల్లా నుంచి మిషన్ భగీరథ నీరు రావడం లేదు. ఉన్నతాధికారుల సహకారంతో సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. వారం రోజులుగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నాం.



పీఓను కలిసి మెమోరాండం అందిస్తున్న రూపేష్‌రెడ్డి

పంటల సాగుకు త్రీఫేజ్ విద్యుత్ ఇవ్వాలి

ఉట్నూర్, జనవరి 16: బేల మండలంలోని పలు గిరిజన రైతులకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని యువజన కాంగ్రెస్ నాయకులు కోరారు. మంగళవారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయంలో పీవో చాహత్‌బాజ్ పేయ్‌ని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధానకార్యదర్శి సామరూపెష్ రెడ్డి మాట్లాడుతూ దేవుజిగూడ, కడ్కి, సదల్‌పూర్, వరూర్ గ్రామాల్లోని చేన్లలో బోరు బావులు ఉన్నా త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం లేక అక్కడున్న రైతులకు పంటలు పండించడం ఇబ్బందిగా మారిందని అన్నారు. ఆదివాసీ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారమన్నారు. ఈ గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి కొడప భీంరావు, ఆనంద్‌రావు, వాసుదేవ్, నాందేవ్, అంబదాస్, తులసిరామ్, జైతు, మారుతి తదితరులున్నారు.



జాతరకు ముస్తాబైన సాలెవాడ మహాదేవ్ ఆలయం

నేటి నుంచి సాలెవాడ మహాదేవ్ జాతర

ఉట్నూర్, జనవరి16: మండలంలోని సాలెవాడలో వెలసిన మహాదేవ్ ఆలయం ప్రాంగణంలో బుధవారం నుంచి జాతర ప్రారంభంకానుంది. మండలంలో మొదటి జాతర కావడంతోపాటు పురాతన శివాలయం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు మహాదేవ్ ఆలయం దర్శనం కోసం వస్తుంటారు. పులిమడుగు నుంచి సాలెవాడ రహదారి గుంతలమయం కావడంతో ప్రతియేటా జాతరకు వస్తున్న భక్తులు ఇబ్బందులకు గురవుతున్న పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బుధవారం పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం జాతర ప్రారంభమవుతుందని, 18న క్రికెట్ పోటీలో ప్రారంభిస్తామని, 1 9 కబడ్డీ పోటీలు ప్రారంభించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 23న కబడ్డీ ఫైనల్ పోటీలు నిర్వహించి 24న కుస్తీ పోటీలు, 25న దహిఅండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న మారుతి మహారాజ్ ఆధ్వర్యంలో హరికీర్తన, 25న విష్ణు మహారాజ్ ఆధ్వర్యంలో కిర్తనలు ఉం టాయని ద్రోహణ కమిటీ సభ్యులు హరితబా యి, సంతోష్, సల్గారే సరస్వతి రవీందర్, సుంద ర్‌సింగ్, రాందాస్, రాజారాంనాయక్, బిక్కుసింగ్, రామచందర్, తదితరులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఎస్పీని కలిసిన లోకభూమారెడ్డి

తలమడుగు, జనవరి16: బదిలీపై జిల్లాకు వచ్చిన ఎస్పీ గౌస్‌ఆలాంను విజయ డైరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అలాగే జిల్లాలో శాంతి సామరస్యాలు ఉండేలా చూడాలని కోరారు. ఇందులో నాయకులు గోకభూమారెడ్డి ఉన్నారు.

● ఎస్పీని కలిసిన నాయకులు

ఆదిలాబాద్‌అర్బన్: నూతనంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలాంను జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆదిలాబాద్ అధ్యక్ష ప్రదాన కార్యదర్శి చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, కార్యవర్గం, మహిళలు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పోతారం నర్సాగౌడ్, కోశాధికారి జెక్కినివార్ అంజయ్యకుమార్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌యాదవ్, తదితరులున్నారు.

వేంకటేశ్వరుని సేవలో గ్రామస్థులు

బోథ్, జనవరి16: మండలంలోని మర్లపెల్లి గ్రామానికి చెందిన 15మంది మహిళలు తిరుపతి వేంకటేశ్వరస్వామి సేవా కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. 15రోజులపాటు మీరు తిరుమలేశుని సేవలో పాల్గొంటారు. తిరుమలేశుని సేవలోపాల్గొనే అవకాశం కలిగినందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు

● రాముని ప్రతిష్ఠాపన సంబరాలు చేద్దాం

బోథ్, జనవరి16: సోనాల మండలకేంద్రంలో ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఇంటింటికీ వెళ్లి రాములోరి అక్షింతలు పంపిణీ చేశారు. తలంబ్రాలు పంపిణీ అనంతరం రామాలయ కమిటీ అధ్యక్షుడు జీ.వి.రమణ అధ్యక్షతన సమావేశమైంది. సమావేశంలో ఈనెల 22న శ్రీరాముని విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం సందర్బంగా గ్రామంలో ఇంటింటా సంబరాలు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ కార్యదర్శి రామగిరి శ్రీనివాస్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

18న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

నేరడిగొండ, జనవరి16: ఇచ్చోడ, బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండలాల విద్యుత్ వినియోగదారుల పరిష్కారాల కోసం ఈనెల 18న ఇచ్చోడ కరెంట్ ఆఫీస్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎన్.సుబ్రమణ్యం ఏడీఈ ఆపరేషన్ ఇచ్చోడ ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ పరమైన సమస్యలు ఉన్నట్లయితే ఈ వేదికలో వారి సమస్యలను పరిష్కరించుకోగలరని విద్యుత్ శాఖ ఎస్ఈ, డీఈ కోరారు.

రూ.24వేల కోట్లతో పీఎం జన్‌మన్

● వర్చువల్ పద్ధతిలో అట్టహాసంగా ప్రారంభించిన ప్రధాని ● పథకం కింద అభివృద్ధికి చర్యలు చేపడతాం: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్



మాట్లాడుతున్న ఎంపీ సోయం



మహిళలకు గ్యాస్ స్టవ్, సిలిండర్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉట్నూర్, జనవరి16: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పీఎం-జన్‌మన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్‌రాజ్‌ప ఈఎస్ కోరారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావ్, జడ్పీచైర్మన్ రాథోడ్‌జనార్ధన్, ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు, ఐటీడీఏ పీవో చాహత్‌బాజ్ పేయ్‌లతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించిన పీఎం-జన్‌మన్ ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

● రూ.24 వేల కోట్లతో..

ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం -జన్‌మన్) పథకం కింద ఆదివాసీ గ్రామాలు, పీవీటీఈ కుటుంబాల అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా సుమారు రూ.24వేల కోట్ల నిధులు ప్రధాని విడుదల చేసినట్లు చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో 197 ఆవాసాలలో సురక్షితమైన గృహనిర్మాణం, తాగునీరు, పారిశుద్యం, మెరుగైన విద్య, ఆరోగ్యం - పోషకాహారం, విద్యుత్, రహదారులు, టెలికాం కనెక్టివిటీ వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు. ఎంపీ సోయం బాపురావ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ఆదివాసీ కుటుంబాలను గుర్తించి పీఎం-జన్‌మన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఆదివాసీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రధాని మోదీకి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీ తండాలు, గూడాలలో వైద్యం, వంటగ్యాస్ కనెక్షన్లు, విద్యుత్, మంచినీరు, రహదారులు, పక్కా గృహాలు వంటి సౌకర్యాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ కోరారు. జడ్పీచైర్మన్ జనార్ధన్‌రాథోడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయమహా అభియాన్ (పీఎం - జన్మన్) పథకాన్ని ప్రతి పీవీటీజీ కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదివాసీల అభివృద్ధికి కృషిచేస్తున్న ప్రధానికి జడ్పీచైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతీ ఆదివాసీ కుటుంబానికి అందించాలని కోరారు.

● 197 గ్రామాల్లో దశల వారీగా అభివృద్ధి

పీవో మాట్లాడుతూ పీఎం-జన్‌మన్ పథకం ద్వారా పీవీటీజీ కుటుంబాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. 197 ఆవాసాలలో దశల వారీగా పథకాన్ని అమలు చేస్తామన్నారు. పీవీటీజీ కుటుంబాలు ఆధార్, కులధృవీకరణపత్రాలు పొందేందుకు క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు.

● గ్యాస్ కనెక్షన్‌ల పంపిణీ

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్‌లను, కుల, ఆధార్, పీఎం - జన్‌మన్ ధృవీకరణ పత్రాలను పలువురు లబ్దిదారులకు కలెక్టర్, ఎంపీ, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, పీవోలు అందజేశారు. అనంతరం సంచార వైద్యశాల వాహనాన్ని ఎంపీ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్‌మెహాతో, మహిళ కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి, డీడీ దిలీప్ కుమార్, జిల్లా రవాణా అధికారి పి.శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నరేందర్‌రాథోడ్, ఆదివాసీ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్ అర్బన్: రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్బంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో పోస్టర్, కరపత్రికను ఆవిష్కరించారు. ట్రాఫిక్ రూల్సుని 'పాటిద్దాం-రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం' అనే నినాదంతో రోడ్డు భద్రత మసోత్సవాల పోస్టర్‌లను ఎంపీ సోయంబాపురావ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, జడ్పీచైర్మన్ జనార్ధన్‌రాథోడ్, కలెక్టర్ రాహుల్‌రాజ్, పీవో ఐటీడీఏ చాహత్‌బాజ్‌పేయ్, డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల ఉమ్మడి జిల్లా ఉపరవాణాకమిషనర్‌లు ఆవిష్కరించారు.



పోస్టర్, కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

గణతంత్ర దినోత్సవ సభను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే

ఉట్నూర్, జనవరి 16: ఈనెల 26న ఇంద్రవెల్లి మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో దళిత సంఘాల నాయకులతో కలిసి సభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26న ఇంద్రవెల్లి మండలకేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా నలుమూలల బహుజన సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లె మనోహర్, ప్రధాన కార్యదర్శి వాఘ్మారేకాంరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, పెద్దలు మోరేదిలీప్, మస్కేరాజవర్ధన్, కొండిబా, కాంగ్రెస్ నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

నేరడిగొండ, జనవరి 16: మండలంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతీ ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసుకుని ప్రతీ ఇంటా పిండివంటలు చేసుకుని పండుగ సంబరాలను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఇంటి వద్ద గంగిరెద్దు ప్రదర్శన నిర్వహించగా గంగిరెద్దుకు ఎమ్మెల్యే పూజలు చేసి అలంకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగిరెద్దును ఆడించడం ఓ అరుదైన కళని పేర్కొన్నారు. బోథ్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ఎంపీపీ రాథోడ్‌సజన్ పాల్గొన్నారు.

జీవో 3ను పునరుద్ధరించాలి

ఉట్నూర్, జనవరి 16: జీవో 3ను పునరుద్ధరించాలని ఆదివాసీ సంక్షేమ పరిస్థితి జిల్లా అధ్యక్షుడు ఆడ శంకర్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండలకేంద్రంలోని గుసాడిగుట్టలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉట్నూర్ మండల కార్యవర్గం నూతన అధ్యక్షుడిగా మరపశంబు, గౌరవ అధ్యక్షుడిగా ఆత్రంమారుతి, ఉపాధ్యక్షుడిగా మేస్రం ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా కిరణ్, సహాయ కార్యదర్శిగా సుధా, కోశాధికారిగా నాందెవ్, సభ్యులుగా జైవంత్,నార్నూర్ మండలం కమిటీ అధ్యక్షులుగా పూసం ఇసురు, గౌరవ అధ్యక్షులుగా ఆత్రంరాము, ప్రధాన కార్యదర్శిగా గోవిందు, ఉపాధ్యక్షుడిగా సంతోష్, ప్రచారకార్యదర్శిగా సోంజి, కార్యదర్శిగా చాకటి రాహు, కోశాధికారిగా జాకీష్, నాందేవ్, శ్యామ్‌రావు ఎన్నికయ్యారన్నారు.